హైదరాబాద్ వార్త



## 3నుంచి శ్రీమహాకాళీ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



మహాకాళీ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ ఈ ఓ, ఫౌండర్ ఫ్యామిలీమెంబర్లు

**బేగంపేట అక్టోబరు 1,ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి దేవాలయంలో ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి తెలియజేసారు.మంగళవారం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సురిటి కామేష్‌తో కల్సి ఆయన విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9రోజుల పాటు అమ్మ వారు ఒక్కో రోజు ఒక్కో అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనుందన్నారు.ప్రతి రోజు ఉదయం గం 9.30నిల నుంచి భక్తులకు అలంకార దర్శనం ఉంటుందన్నారు.3న బాలాత్రిపుర సుందరీదేవి,4న గజలక్ష్మిదేవి, 5న గాయత్రీదేవి,6న అన్నపూర్ణదేవి,7న భవానీదేవి,8న రాజరాజేశ్వరీదేవి, 9నసరస్వతీదేవి,10న మహిషాసుర మర్ధినిదేవి,11న దుర్గాదేవి,12న మహాకాళీ దేవి అలంకారంలో దర్శనం ఉంటుందన్నారు.ప్రతిరోజు నిత్య చండీహోమం,మహర్నవమి చండీహోమం,11వతేదీన పూర్ణాహుతి హోమం,ప్రతి రోజు అభిషేకాలు,లలితా సహస్రనామార్చన,12వతేదీ సాయంత్రం గం 4లకు అమ్మ వారి ఊరేగింపు ఉంటుందని చెప్పారు.నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఈ ఓ తెలియజేసారు.దేవాలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించడంతో పాటు దేవాలయం మొత్తం ప్రత్యేక అలంకరణ చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి రోజు సాయంత్రం గం 6ల నుంచి గం 9ల వరకు దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక ,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతలు

**☛చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లో కొనసాగుతున్న ఇళ్ల కూల్చివేతలు ☛ఖాళీచేసిన వారి ఇళ్లను కూల్చివేస్తున్న వైనం**



మూసానగర్, శంకర్‌నగర్‌లో ఇళ్లను కూల్చివేస్తున్న దృశ్యం



**మలక్‌పేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతలు ప్రారంభం అయ్యాయి. మంగళవారం ఉదయం చాదర్‌ఘాట్ మూసీ పరివాహక ప్రాంతం వెంట మూసానగర్, శంకరనగర్‌లో కూల్చివేతలు చేపట్టడం జరిగింది. కొద్దిరోజుల క్రితం మూసీ పరివాహక ప్రాంతం వెంబడి చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్, ముసారాంబాగ్ ప్రాంతాలలో అధికారులు ఇళ్లకు మార్కింగ్ చేసిన సంగతి తెలిసిందే. కాగా హిమాయత్‌నగర్ మండల పరిధిలో సుమారు 225 ఇళ్లను గుర్తించి మూసానగర్, శంకర్‌నగర్‌లో మార్కింగ్ చేయడం జరిగింది. మార్కింగ్ చేసిన ఇళ్లల్లో నివసిస్తున్న నిర్వాసితులు స్వచ్ఛందంగా అంగీకరించడంతో వారిని చంచల్‌గూడ పిల్లిగుడిసెలు ప్రాంతంలోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకు తరలించారు. మూసానగర్, శంకర్‌నగర్‌లో సుమారు 160 ఇళ్లను ఖాళీచేయడం జరిగింది. ఖాళీ చేయించిన నిర్వాసితులలో పలువురిని చంచల్‌గూడ పిల్లి గుడిసెలు ప్రాంతంలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లకు తరలించగా మిగిలిన వారిని బోడుప్పల్ ప్రతాపసింగారం డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లకు తరలించారు. మంగళవారం హిమాయత్‌నగర్ తహశీల్దార్ సంధ్యారాణి, షేక్‌పే తహశీల్దార్ అనితారెడ్డి, వెస్ట్‌మారేడుపల్లి తహశీల్దార్ భీమయ్యగౌడ్‌లు సిబ్బందితో కలిసి చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లో నిర్వాసితులు ఖాళీచేసిన ఇళ్ల కూల్చివేత కార్యక్రమాన్ని చేపట్టారు. అధిక సంఖ్యలో ఇళ్ల కూల్చివేత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మిగిలిన నిర్వాసితులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలం కేటాయించాలి : నిర్వాసితులు**

మూసీ పరివాహక ప్రాంతంలో పలు దశాబ్దాల నుంచి తాము నివసిస్తున్నామని, ఒక్కసారిగా వచ్చి తమ ఇళ్లను కూల్చివేస్తామని వెంటనే ఖాళీ చేసి వెళ్లిపోవాలని అంటే ఏవిధంగా సాధ్యమని కొందరు నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీ చేయడానికి తమకు రెండుమూడు నెలల సమయం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని, ఇళ్లను కోల్పోయిన తమకు నగరంలోనే ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. తమకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు వద్దని స్పష్టంచేశారు.

# పూల జాతర



**పుట్టింటికి వచ్చిన ఆడపడుచుల్లా.. రెక్కలు విచ్చిన సీతాకోకచిలుకల్లా.. కరుణించి కాపాడే అమ్మవారిలా.. 'బతుకమ్మ'రానే వచ్చింది.. వాడవాడా భక్తిప్రపత్తులు నింపనుంది..బుధవారం 'ఎంగిలిపూల'వేడుకలు ప్రారంభంకానున్నాయి.ఒక్కేసి పువ్వేసి చందమామా అంటూ మహిళలు సందడి చేయ నున్నారు.తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో ఆటపాటలతో అలరించనున్నారు.సద్దుల బతుకమ్మతో సంబురాలు ముగియనున్నాయి.**

## రేపటినుంచి "చికెన్ గున్యా" నివారణకు స్పెషల్‌డ్రైవ్

**-దోమల ఉత్పత్తి జరిగే ప్రాంతాలపై ఫోకస్**

**-గృహాలు, అపార్ట్‌మెంట్‌లల్లో యాంటీలార్వా ఆపరేషన్లు**

**-జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి**

**హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:** చికెన్‌గున్యా కేసుల నివారణకు ఈనెల 3వ తేదీ నుంచి స్పెషల్‌డ్రైవ్ చేపట్టి, యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాలను నిర్వహించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట సంబంధిత అధికారులను ఆదేశించారు. చికెన్‌గున్యా కేసు నమోదైన ఇళ్లు చుట్టుపక్కల 50నుంచి వంద ఇళ్లవరకు సర్వే చేసి దోమల ఉత్పత్తి జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వఉంటే యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ చేయాలని సూచించారు. తాళం వేసిన ఇండ్లు, భవననిర్మాణ స్థలాలు, ఫంక్షన్‌హాల్స్, ఓపెన్‌ప్లాట్లు ఏరియాలను సందర్శించి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో చికెన్ గున్యానివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. నీటి నిల్వ గలతొట్లు, డ్రమ్ములు , కూలర్లలో నీటిని తొలగించి శుభ్రం చేయాలని, అదేవిధంగా టైర్లు, ఖాళీ కొబ్బరిబోండాలను తొలగించాలని, చిన్నచిన్న నీటిగుంతలను పూడ్చాలని, నీటి నిల్వగల మురికి నీటిలో ఆయిల్‌బాల్స్ వేయాలని , గంబూషియా చేపలు వదలాలని కమిషనర్ సూచించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మెడికల్ ఆఫీసర్లు, జిహెచ్‌ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుని ప్రైవేట్ హాస్పిటళ్లలో నమోదైన చికెన్‌గున్యా కేసులకు టెస్టులు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ నుంచి వచ్చేరోజువారీ కేసుల వివరాలు ఛీఫ్ ఎండమాలజిస్ట్ ఆఫీసుకు పంపినట్లయితే యాంటీలార్వా ఆపరేషన్, ఫాగింగ్, పైరత్రం స్ప్రేలు చేసి చికెన్‌గున్యా కేసులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్‌మెంట్ ,సెల్లార్లలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ,ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికెన్‌గున్యాకు సంబంధించిన రోగి వివరాలు, అడ్రస్‌తో సహా విధిగా నమోదు చేయాలని సూచించారు.

# దంచికొట్టిన వాన

**రహదారులు జలమయం..పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్**



**హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:** నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రహదారులు జలమయం కావడంతో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగాయి. పంజాగుట్ట ,బేగంపేట్, కూకట్‌పల్లి, మూసాపేట్, నిజాంపేట్ ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షం కురిసింది. జూబ్లీహిల్స్,బంజారాహిల్స్ పంజాగుట్ట , ఎస్‌ఆర్‌నగర్, ఎర్రగడ్డ, ఈఎస్‌ఐ, సెక్రటేరియట్, ట్యాంక్‌బండ్ , హిమాయత్‌నగర్, బషీర్‌బాగ్, అబిడ్స్,నాంపల్లి,కోటి ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై నీరు నిలిచింది. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపో యాయి. ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంజాగుట్ట, అమీర్‌పేట్ రహదారి చెరువులను తలపించేలా వరదనీటితో నిండిపోయింది.

## సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:** మూసీ పరివాహక ప్రాంతం నుంచి స్వచ్ఛందంగా డబుల్‌బెడ్‌రూం భవన సముదాయంలోనికి వెళ్ళిన వారి సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్‌సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతం నుంచి పిల్లిగుడిసెలు, జియాగూడ, డబుల్‌బెడ్‌రూం భవన సముదాయాలలోనికి స్వచ్ఛందంగా వెళ్లిన వారికి విద్యుత్, నీటి సరఫరా మరే ఇతర సమస్యలు ఉంటే హైదరాబాద్ కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## నేడు పలు ఎంఎంటిఎస్ రైళ్లు రద్దు

**హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:** అక్టోబర్ 2 బుధవారం నగరం పరిధిలో పలు ఎంఎంటిఎస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. పలు అభివృద్ధి పనుల కారణంగా రైళ్లను రద్దుచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉందానగర్ -లింగంపల్లి, లింగంపల్లి -ఉందానగర్, ఫలక్‌నుమా -లింగంపల్లి, లింగపల్లి -ఉందానగర్ రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు. ఈరైళ్ల రద్దు నేపథ్యంలో ప్రయాణికులు ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలు చూసుకోవాలని సూచించారు. మళ్లీ 3వ తేదీ యథావిధిగా రైళ్లు నడవనున్నాయని తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్యాయత్నం

**-ఒకరు మృతి.. చికిత్స పొందుతున్న నలుగురు**

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ సైధిరెడ్డి, ఎస్ ఐ మారయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలుకు చెందిన వెంకటేశ్వరప్రసాద్, లత దంపతులు బతుకుతెరువు కోసం నగరానికి వచ్చి దిల్సుఖ్నగర్లోని కోదండరాంనగర్ లో కుటుంబంతో కలిసి కిరాణా షాపులో నడుపు కుంటూ నివాసం ఉంటున్నారు. కొంత కాలంగా ఆర్థిక పరిస్థితులు బాగోలేక సుమారు రూ.25 లక్షల నుండి రూ.30లక్షల వరకు అప్పులు కాగా, అప్పులు కట్టలేక వారి 5గురు కుటుంబ సభ్యులు అందరూ కలసి ఆత్మహత్య చేసుకోవాలని గౌలిపురా వద్ద గల ఒక ఫెర్టిలైజర్ షాప్‌లో పురుగుల మందు రెండు బాటిల్లను కొనుక్కొని కుటుంబ సభ్యులందరూ తాగి ఇంట్లో లోపలి నుండి గడియ పెట్టుకొన్నారు. వేంకటేశ్వర ప్రసాద్ ఆ ఇంటిలోనే క్రింద అద్దెకు వుంటున్న రాజశేఖర్ అనే వ్యక్తికి సమాచారము ఇవ్వగా తాను వెంటనే డైయల్ 100 కు కాల్ చేసి సమాచారము ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు తీసి చూడగా 5గురు కుటుంబ సభ్యులు పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వేంకటేశ్వర ప్రసాద్, లతలు, సందీప్, సాయి స్వరూప్ చికిత్స జరుగుతుండగా వంశీ కృష్ణ(26) మృతి చెందాడు. మిగత నలుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

# ఖజానాకు గండికొడుతున్న విదేశీ మద్యం

**-అక్రమ మార్గాల ద్వారా నగరానికి తరలింపు**

**-నకిలీ విదేశీ మద్యంతో కోట్లకు పడగలెత్తుతున్న వ్యాపారులు**

**-ముమ్మర తనిఖీలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులు**



**హైదారబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:** మహానగరంలో ఇటీవల విదేశీ మద్యం చాపకింద నీరులా నగరమంతా విస్తరిస్తోంది. ఎక్కడ కావాలంటే అక్కడ వివిధ దేశాలకు చెందిన మద్యం సీసాలు దొరుకుతునా న్నాయి. అధికారులు ఎంత నిఘాపెట్టినా నగరంలోని చాలా ప్రాంతాల్లో విదేశీ మద్యం అమ్మకాలు కట్టడి కాలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి దీంతో రాష్ట్ర ఖజానా అధాయానికి భారీ స్థాయిలో గండి పడుతుంది.అయితే కొన్నేళ్లుగా ఎప్పుడూ ఇంత భారీ స్థాయిలో విదేశీ మద్యం అమ్మకాలు సాగలేదని నూతన సంవత్సర వేడుకల్లో అధికశాతం విదేశీ మద్యం అమ్ముడుపోయిందని తెలుపుతున్నారు. విదేశీ మద్యం అమ్మకాలు జోరుగా సాగడంపై ఆబ్కారీ అధికారలు విస్తురుపోతున్నారు. దీనిని నిలువరించేందుకు కొన్ని రోజులుగా ప్రత్యేక నిఘా పెట్టారు. ఎక్కడెక్కడ విదేశీ మద్యం ఎవరి ద్వారా వస్తుందో ఆరా తీస్తున్నారు. దీనివెనుక ఎవరైనా ప్రముఖులు ఉన్నారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగిసు_న్నారు. ఈనేపథ్యంలో శంషాబాద్‌లో ముఠాను పట్టుకున్నారు. అలాగే విదేశీ మద్యం తాగేందుకు మందుబాబులు ఆసక్తి చూపడంతో కొందరు దీని పేరుచెప్పి స్వదేశీ మద్యంను అమ్మేస్తున్నారు. విదేశీ మద్యం ఖాళీ సీసాలను సేకరించి అందులో స్థానికంగా దొరికే మద్యాన్ని నింపుతున్నారు. విదేశీ పేరుతో అధికధరలకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో సీసా రూ.500 నుండి 1000 వరకు అదనంగా లబ్ధిపొందుతున్నారు.

**వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన విదేశీ మద్యం..**

ఇటీవల అక్రమ మార్గాల్లో విదేశీ మద్యాన్ని తీసుకుస్తున్న 39మందిని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.12 లక్షల విలువ చేసే 324 బాటిళ్ల విదేవీ మద్యాన్ని సీజ్ చేశారు. ఒక రాష్ట్రంలోని డ్యూటీఫ్రీ మద్యాన్ని మరో రాష్ట్రానికి తరలించడం నేరమని గోవా ,ఢిల్లీ హరియాణా నుంచి సుంకం చెల్లించని లిక్కర్‌ను తరలిస్తున్నట్లు సమాచారం అందుకుని శంషాబాద్ విమానాశ్రయంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ,రంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్, శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ బృందాలు నిఘా పెట్టాయి. ఈనేపథ్యంలో గోవా నుంచి వచ్చిన 39మంది బ్యాగేజీలో 324 బాటిళ్లను గుర్తించారు. ఈమద్యం విలువ రూ.12లక్షల వరకు ఉంటుందన్నారు. ఒక వ్యక్తికి ఇతర రాష్ట్రాల నుంచి ఆరుపుల్ బాటిళ్లను తెచ్చుకునే అనుమతి ఉంటుందనే తప్పుడు ప్రచారంతో ఇలా విదేశీ మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. -అలాగే రెండునెలల క్రితం విదేశీ మద్యం తరలిస్తున్న వ్యక్తులను రాజే ంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుండి 8లక్షల విలువైన విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బెంగళూర్ నుండి హైదరాబాద్‌కు విదేశీ మద్యం తీసుకొస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్‌ను కూకట్‌పల్లిలో అరెస్ట్ చేశారు. బస్సును సీజ్ చేసి బస్సులో ఉన్న 31 విదేశీ మద్యం బాటిళ్లను సా ్వధీనం చేసుకున్నారు

కేవలం ఇవేగాక చాలా ప్రాంతాల్లో విదేశీ మద్యంతో పట్టుబడుతున్న దాఖలాలు చాలా ఉన్నాయి. అయితే ఈమద్యం ఎక్కడి నుండి వస్తుంది,ఏఏ మార్గాల ద్వారా నగరంలోకి ప్రవేశిస్తుంది,ఎవరైనా బడాబాబులు హస్తం ఉందా అన్న కోణంలో పరిశీలించి వారిపై చర్చలు తీసుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉంది. లేనిపక్షంలో ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండిపడే అవకాశం ఉంది.

# మ్యాన్‌హోల్స్ మరమ్మతులు

**-సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు**

**: కమిషనర్ సత్యనారాయణరావు**

**(వార్త ప్రభావం)**



మ్యాన్‌హోల్ మరమ్మత్తులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**దుండిగల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వాహణపై మంగళవారం వార్త దినపత్రికలో 'పడకేసిన పారిశుధ్య నిర్వాహణ ' పేరుతో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ పరిధి గండిమైసమ్మ చౌరస్తాలోని సమీప కాలనీలలో రోడ్లపై మురుగునీరు వరదలా పారుతున్న ప్రాంతాలను కమీషనర్ సత్యనారాయణరావు పరిశీలించారు. వెంటనే సిబ్బందిని రప్పించి కూడుకుపోయిన మ్యాన్‌హోల్స్‌ను మిషనరీస్ సహాయంతో మరమ్మత్తులు చేయించారు. రోడ్లపై మురుగు పారకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కాగా సమస్య తీవ్ర జఠిలంగా ఉందని తాత్కలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. స్పందించిన కమీషనర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా సమస్య మరోసారి ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. చెత్తవ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని స్వచ్ఛ ఆటోలకు అందించాలన్నారు. వ్యర్థాలను ఇష్టానూసారంగా డ్రైనేజీలోకి వదలివేయడంతో ఇబ్బందులు తలెత్తు తున్నాయని పేర్కొన్నారు. సమస్య పరిష్కారా నికి కాలనీవాసులు సైతం సహాకరించాలని కోరారు. కార్యక్రమంలో సాని టరీ ఇన్‌చార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పూజనీయమైన ప్రాణి ఆవు



ఆవును కొనుగోలు చేసి పూజిస్తున్న మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ,తదితరులు

**నందిగామ అక్టోబరు 1,ప్రభాతవార్త :**
ఆవు సృష్టిలో అత్యంత విలువైన ,పూజనీయమైన,దైవంతో ,సకల దేవతలతో సమానమైనది,14లోకాలు గోమాతలో నివసిస్తాయని వేద బ్రాహ్మణులు చెబుతారు.మూడు కోట్ల దేవతలు ఆవులో నిక్షిప్తమై ఉంటాయని అంటారు.అంతటి పరమ పవిత్ర మహిమాన్వితమైన ఆవును పూజించడం మానవజన్మ సుకృతం. నందిగామ మండల కేంద్రం మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ ఆవును కొనుగోలు చేసి పూజించడం శ్రేయస్కరం.హైందవ ధర్మ సంస్కృతిలో ఆవు పాత్రను వెలకట్టలేం.సర్వేజనా సుఖినోభవంతు...ఆవును పూజిద్దాం...ప్రకృతిని ఆరాదిద్దాం....గోమాతను పూజించిన వారిలో కాంగ్రెస్ నేతలు జిల్లెల బాల్ రెడ్డి,చాకలి నర్సింలు,రైతు బుడ్డగోల్ల నర్సింలు,ఎర్రగారి రమేష్,సప్పిడి మహేష్,గ్రామస్తులు,ఉన్నారు.

## మంతన్ గౌరెల్లిలో వీధిలైట్ల పంపిణీ



మంతన్ గౌరెల్లి గ్రామంలో వీధిలైట్లను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపిటిసి కొర్ర అరవింద్ నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**యాచారం అక్టోబరు1,ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని మాజీ ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ అన్నారు.మంగళవారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి,కేసి తండాల్లో ఎంపి నిధుల కింద 27 వీధిలైట్లను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.బడుగు ,బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు.రాబోయే రోజుల్లో పేదలందరికీ రేషన్ కార్డులు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ,మాజీ వార్డు సభ్యులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు నైతిక విలువలు పాటించాలి

**..మేడ్చల్ జిల్లా టియుడబ్ల్యుజె అధ్యక్షుడు బాల్‌రాజ్**

**శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త**
పాత్రికేయులు నైతిక విలువలు పాటించినపుడే సమాజంలో గౌరవం ఉంటుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టియుడబ్ల్యుజె అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండల కేంద్రంలోని ఓ రిసార్టులో శామీర్‌పేట ఉమ్మడి మండల ప్రెస్‌క్లబ్ సమావేశం మండల అధ్యక్షులు రాజిగళ్ల భూపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించటానికి టియుడబ్ల్యుజె కృషి చేస్తుందని అన్నారు. మీడియా రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలు, పలు అంశాలపై చర్చించటం జరుగుతుందన్నారు. ఇళ్ల పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తుందని దీనికి సంబంధించి అర్హులైన పాత్రికేయుల నుంచి ధరఖాస్తులు కోరటం జరుగుతుందన్నారు. బాధ్యతాయుతంగ పాత్రికేయులు పనిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానకర్తగా పత్రికారంగం వ్యవరించటం జరుగుతుందని బాల్‌రాజ్ అన్నారు. ఈ సమావేశంలో శామీర్‌పేట ఉమ్మడి మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు డి.కృష్ణ, ఉపాధ్యక్షులు బి.ప్రభాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సింగం పవన్‌కుమార్, కోశాధికారి క్యాతం రవి, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు



దేవరయాంజాల్‌లోని సెంట్‌మేరీస్ పాఠశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్న దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజాల్ సెంట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు (బాలికలు), తూంకుంటలోని విజ్ఞాన్‌భారతి హైస్కూల్ విద్యార్థులు (బాలికలు) బతుకమ్మ సంబరాలు ఘనంగ జరుపుకున్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజాల్, తూంకుంటల్లోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఆటపాటలతో ఘనంగ జరుపుకున్నారు. రానున్న దసరాపండుగ, బతుకమ్మ పండుగలను పురస్కరించుకుని పాఠశాలల విద్యార్థులు ముందస్తుగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. బతుకమ్మలు చేసిన ప్రతిభావంతులను గుర్తించి విద్యార్థులకు ప్రశంసపత్రాలను అందజేశారు. దేవరయాంజాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్,కరస్పాండెంట్ నీరజమైఖేల్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పి.నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తూంకుంటలోని ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి.హన్మంతరెడ్డి, ప్రిన్సిపల్ జంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గుబీర్ల కళాకారుల గడపగడపకు సంక్షేమయాత్ర

**కొడంగల్,అక్టోబర్1,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఒగ్గు పూజారుల గోసను తెలుసుకోవడానికి గడపగడపకు సంక్షేమయాత్ర కార్యక్రమాన్ని కొడంగల్ పట్టణంలో సీనియర్ ఒగ్గు బీర్ల కళాకారుల సమక్షంలో నిర్వహించారు.ఒగ్గు బీర్ల ప్రధాన డిమాండ్స్ గుర్తింపు కార్డులు, ఫించన్లు,ఇన్సురేన్స్ కల్పించడం, రాష్ట్రంలో ఉన్న ఒగ్గు పూజారుల హరిగోసలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వీలైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపాలనేటువంటి కాంక్షతో మంగళవారం మొదలైన యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి జిల్లాకు తీసుకెళ్లాల్సిన అవసరం అవశ్యకత రాష్ట్రసంఘం మీద ఉన్నదని గుర్తించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్రప్రధానకార్యదర్శి ఉస్తాద్ ఒగ్గురవి,కోశాధికారి గజర్ల బుగ్గన్న,కార్యదర్శి మధు,చుక్క సత్తయ్య,చుక్క అంజయ్య, ప్రచారకార్యదర్శి మైపాల్,జిల్లా అధ్యక్షు లు శాంతప్ప, ప్రధాన కార్యదర్శి బీరప్ప,పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ ప్రాంగణంలో 2కె రన్

**శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త**
తూంకుంటలోని తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగ విద్యార్థులతో జరిగిన 2కె రన్, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులతో 2కె రన్ కార్యక్రమంతో పాటు స్వచతా హీ సేవా-2024 విద్యార్థులతో స్వచ్ఛదనంపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. తూంకుంటలోని పల్లవి ప్రోగ్రేసివ్ హైస్కూల్ విద్యార్థులతో దొంగల మైసమ్మ చౌరస్తా నుంచి తూంకుంట అంబేద్కర్ విగ్రహం వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగ జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ తూంకుంట మున్సిపల్ పరిధిలోని ప్రజలు అందరు స్వచ్ఛతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చెత్తను తడి, పొడి హానికరమైన చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు వేయాలని సూచించారు. జాతిపిత మహాత్మాగాంధీ స్పూర్తితో స్వచ్ఛతపై పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యావరణ పరిరక్షణపై తమ వంతు బాధ్యతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టి మేనేజర్ శ్రవణ్‌కుమార్, డిఇఇ సునీత, ఆర్ఐ భాస్కర్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆర్.రేణుక, పలువురు వార్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు, జవాన్లు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, తెలంగాణ స్పోర్ట్సు స్కూల్, పల్లవి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



.తూంకుంటలోని తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులతో జరిగిన 2కె రన్,స్వచ్ఛతా హీ సేవా-2024లో భాగంగ ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగిన దృశ్యం

## దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు గట్టిబందోబస్తు
### -చార్మినార్ ఏసిపి చంద్రశేఖర్



సమావేశంలో చార్మినార్ ఏసిపి పి.చంద్రశేఖర్ మాట్లాడుతున్న దృశ్యం

**చార్మినార్,అక్టోబరు 1 ప్రభాతవార్త :** శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు సందర్భంగా పాతబస్తీలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని చార్మినార్ ఏసిపి పి.చంద్రశేఖర్ అన్నారు.దసరా మహోత్సవాలు సందర్భంగా మంగళవారం రాత్రి చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో పలు బెంగాలీ సంఘాల అధ్యక్షులు,దుర్గామాత ఉత్సవాల కమిటి నిర్వాహకులతో నిర్వహించిన సమావేశానికి ఏసిపి పి.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు నెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరగనున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఉత్సవాల నిర్వాహకుల చాలా జాగ్రత్తగా ఉండాలని,ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను జరుపుకుని తమ సహకారాన్ని పోలీసులకు అందించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రశేఖర్,హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ సురేందర్, కామాటిపుర ఇన్‌స్పెక్టర్ కమలాకర్,తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్‌తో పాటు పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్‌కాలనీ సమస్యలపై జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి



జోనల్ కమిషనర్‌కు సమస్యలపై వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ గంగాదర్‌రెడ్డి, భేరి రామచందర్‌యాదవ్ తదితరులు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
నేతాజీనగర్‌కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్డు సమస్యలను వెంటనే పరిష్కారాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి నేతాజీనగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్‌తో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ..గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్ కాలనీ సాయిబాబా దేవాలయం,వివిధ గల్లీలల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,రోడ్ల సమస్యలపై తక్షణమే అధికారులు స్పందించి పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలనీలో రోడ్లు చిత్తడిగా మారాయని, దీంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అస్తవ్యస్థంగా మారిందన్నారు.ఈ విషయమై గతంలో అధికారులకు విన్నవించామని,జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తమ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నేతాజీనగర్‌కాలనీలో నెలకున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.
నేతాజీనగర్ కాలనీ సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డికి నేతాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. జోనల్ కమిషనర్‌ను కలిసిన వారిలో కాలనీ ఉపాధ్యాయులు రాయుడు, కే.నరసింహాయాదవ్, సాయిబాబా దేవాలయం ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ, కాలనీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున ఉద్యమాలు

**చిక్కడపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త:**



అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రతపై 'రాష్ట్రస్థాయి సదస్సు' లో పాల్గొన్న నేషనల్ అలయన్స్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ(నాస్) ప్రతినిధులు

కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైందని నేషనల్ అలయన్స్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ(నాస్) జాతీయ ప్రతినిధి మనాలి బెన్ అభిప్రాయపడ్డారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నేషనల్ అలయన్స్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ(నాస్), తెలంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆన్ సోషల్ సెక్యూరిటీ తెలంగాణ ఆధ్వర్యంలో 'అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రతపై 'రాష్ట్రస్థాయి సదస్సు' నాస్ కన్వీనర్ పోగూరి చెన్నయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నాస్ ప్రతినిధి మనాలి బెన్ మాట్లాడారు. తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ప్రధాన కార్యదర్శి మట్టగళ్ళ వెంకటయ్య మాట్లాడుతూ కార్మికులను గుర్తించి సంక్షేమబోర్డులో పేర్లను నమోదు చేసుకోవాలని, రూ.50వేలు ప్రసూతి కోసం వేతనపరిహారం ఇవ్వాలని, ఐదు ప్రధాన ప్రయోజనాలతో ఉద్యోగుల స్టేట్ ఇన్స్యూరెన్స్(ఈఎస్ఐ)తో లింక చేయాలని, అర్హులైన వారందరికి కనీస పెన్షన్ రూ.5వేలు ఇవ్వాలని, వైకల్యం, మరణ పరిహారం కనీసం రూ.5లక్షలు ఇవ్వాలని, హక్కులు పొందడానికి కార్మికులు ఒక్కొక్కరు సంవత్సరానికి రూ.50 తమ సభ్యత్వ చందాగా చెల్లించడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. కాగా అక్టోబరు 16న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ప్రపంచ ఆకలి దినోత్సవం'గా పరిగణిస్తూ నిరసన తెలపాలని, రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో 16వ తేదీ వరకు 'ప్రజా చైతన్య కార్యక్రమాల' ద్వారా వ్యవసాయ కూలీల అసంఘటితరంగ కార్మికుల డిమాండ్లతో ఆయా జిల్లాల్లో జిల్లా కలెక్టర్‌లను కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికుల సమస్యలపై వినతిపత్రాలను ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది. ఈ సదస్సులో సేవాసంస్థ నిర్వాహకులు సాక్షి, కార్మిక సంఘ నాయకులు సుదర్శన్, ఎన్ఏపిఎస్ జాతీయ నాయకురాలు మీరా సంఘమిత్ర, ప్రభాస్ సంఘం ప్రవాసి సంఘం ప్రతినిధులు స్వదేశీ పర్కిపండ్ల, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక చైతన్య యూనియన్ నాయకులు కళ్లెపు చంద్రశేఖర ప్రసాద్, పత్తిలక్ష్మి

## జెబిఎస్‌లో కన్న బిడ్డను వదిలి వెళ్లిన తండ్రి

**కంటోన్మెంట్,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌లో సంవత్సరం కన్న బిడ్డను వదిలేసి పారిపోయిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వేముల వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్ ఫ్లాట్‌ఫారం నెం 23 వద్ద మంగళవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి సంవత్సరం పాపను తీసుకొని వచ్చి తాను బాత్‌రూమ్‌కి వెళ్లి వస్తాను కొద్ది సేపటి వరకు పాపను పట్టుకొమ్మని ఓ మహిళకు అప్పగించి పారిపోయాడు. గంట సేపటి వరకు వాష్‌రూమ్ వ్యక్తి రాకపోవడంతో ఆ పాపను జెబిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గంగుల నరేందర్ రెడ్డికి అప్పగించి వెళ్లింది. హెడ్‌కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు మారేడ్‌పల్లి పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని ఆ పాపను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ.లక్ష్మి నారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

## మూడవసారి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎస్.విజయసాగర్‌రెడ్డి

**జీడిమెట్ల, అక్టోబర్ 1, ప్రభాతవార్త**
130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీలో జరిగినటువంటి సంక్షేమ సంఘం ఎన్నికలలో ఎస్.విజయసాగర్‌రెడ్డి వరుసగా మూడవసారి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మంగళవారం సంక్షేమ సంఘం వారు శ్రీ సాయిబాబా దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షునిగా బి.యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నందమ్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ గ్రామంలోని సిపిఆర్ కాలనీలో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీపీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందిస్తూ, సంక్షేమ సంఘం వారికి దేవాలయ కమిటీ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రామలు యాదవ్, కార్యవర్గ సభ్యులు వి.హరిబాబు, జి.ఎస్. రాజు, ఎస్.కె.వి.రాజు, సుందరయ్య, శంకర్ చారి, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

## తార్నాకలో ఘనంగా అంతర్జాతీయ వృద్దుల దినోత్సవం

**తార్నాక, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
ఒంటరి వృద్దులకు మనోధైర్యాన్ని ఇచ్చేందుకు...తరాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు హెల్పే ఏజ్ ఇండియా మంగళవారం తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి హాల్లో ఘనంగా అంతర్జాతీయ వృద్దుల దినోత్సవా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలను హెల్పేజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. యువతకు, పెద్దలకు మధ్య సంభాషణ, గౌరవాన్ని, సహకారాన్ని ప్రోత్సహించేందుకు సంస్థ పలు కార్యాక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ, ద్యాన్సులు, పాటల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు వేపూరి గోపాలరావు, ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.శ్రీధర్,హెల్పేజ్ ఇండియా టెరిటరీ హెడ్ యతేంద్ర యాదవ్,హెల్పేజ్ ఇండియా సీఈఓ రోహిత్ ప్రసాద్ మాట్లాడుతూ ఒంటరి వృద్దులకు మనోధైర్యాన్ని ఇచ్చేందుకు సంస్థ చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. వర్చువల్‌గా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, రాష్ట్ర సెర్ప్ సీఈవో దివ్య గ్రామీణ వృద్దుల సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాల గురించి మాట్లాడారు.వృద్దులు, స్త్రీలు సమాజానికి చేస్తున్న సేవలను గుర్తిస్తూ పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెల్పేజ్ ఇండియా తెలగాణ, ఏపీ సీనియర్ మేనేజర్ వి.సుభాకర్ రెడ్డి, తెలంగాణ, ఏపీ అడ్వకేసీ ఆఫీసర్ శ్యాంకుమార్ పాటు పలువురు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో మహిళ దారుణహత్య...

**పంజగుట్ట, అక్టోబర్1 (ప్రభాతవార్త):**
జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో ఆర్ఎంపీ వైద్యుడి భార్య దారుణ హత్యకు గురైంది.వైద్యుడి భార్యను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. వివరాల ప్రకారం ఎల్లారెడ్డిగూడ నవోదయ కాలనీలో నివాసముండే ఉమామహేశ్వరరావు ఆర్ఎంపీ వైద్యుడు. ఎల్లారెడ్డిగూడలోనే అమ్మ క్లినిక్ పేరిట వైద్యం చేస్తున్నాడు.నవోదయ కాలనీలోని ఫ్లాట్‌నంబర్ 36లో రెండు అంతస్తుల భవనంలో భార్య సుధారాణి ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు.సోమవారం సాయంత్రం పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వచ్చి ట్యూషన్ నిమిత్తం బయటకు వెళ్ళారు. రాత్రి పిల్లలు తిరిగివచ్చేసరికి సుధారాణి రక్తపు మడుగులో పడి ఉంది. వెంటనే పిల్లలు చుట్టుపక్కల వారికి చెప్పి తండ్రికి ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆమె మృతిచెందినట్లు పోలీసులు గుర్తించారు. ఆమెను అత్యంత కిరాతకంగా కత్తితో గొంతుకోసి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు.

**హంతకులెవరో త్వరలోనే తేలుస్తాం..ఏసీపీ వెంకటగిరి..**

జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో మహిళ దారుణహత్య ఘటనలో హంతకులెవరో త్వరలోనే పట్టుకుంటామని జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి తెలిపారు. ఇప్పటికే క్లూస్‌టీం రంగంలోకి దిగి ఆధారాలు సేకరించడం జరిగిందన్నారు. చుట్టుపక్కల సీసీ కెమరాలు పరిశీలిస్తున్నామని, కాల్ డేటా ఆధారంగా ఎవరెవరితో ఫోన్ సంభాషణలు జరిపిన విషయంలో విచారణ వేగవంతం చేస్తున్నామన్నారు.కుటుంబ తగాదాలు ఏమన్నా ఉన్నాయా అనే విషయంలో కూడా పోలీసులు దృష్టిపెట్టారు.

## జిహెచ్ఎంసి చెత్త వాహనం ఢీకొని యువకుడు మృతి

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి చెత్త వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఒక యువకుడు మృతి చెందగా, మరో యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం, రేమద్దుల గ్రామానికి చెందిన బాలస్వామి కుమారుడు బోరోజు అనిల్‌కుమార్ (21) కార్పొరేటర్‌గా పనిచేస్తూ రామంతాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే అతను తన స్నేహితుడు శివకుమార్‌తో కలిసి సోమవారం రాత్రి 12.30 గంటల సమయంలో నాగోల్ నుంచి రామంతాపూర్‌వైపు వెళుతున్నాడు. ఇదే సమయంలో ఉప్పల్ దేవేందర్‌నగర్ సమీపంలోని డంపింగ్ యార్డ్ నుంచి వస్తున్న లారీ వీరి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో అనిల్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, శివకుమార్ స్వల్పంగా గాయపడినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ పుట్టపాగ ఇజాక్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్నేహితుడే హత్య చేశాడు

**ముషీరాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
గత నెల 28న లోయర్‌ట్యాంక్‌బండ్ లోని గోశాల వద్ద జరిగిన జరిగిన దారుణ హత్య స్నేహితుడే చేశాడని పోలీసులు నిర్ధారించారు. దోమలగూడ సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భోలక్‌పూర్‌లో నివసించే మహ్మద్ బషీర్ (30), ఫహిముద్దీన్ (32) ఇద్దరూ స్నేహితులు. వారు రోజూ కేవికే వైన్స్‌లో మద్యం సేవిస్తూ ఉండే వారు. కొద్ది రోజుల క్రితం మద్యం సేవిస్తూ ఉండగా వారి ఇద్దరి మధ్య వాదన జరిగి, బషీర్ స్నేహితుడైన ఫహిముద్దీన్‌ను చంపుతానని బెదిరించాడు. బషీర్ చంపుతానన్నాడనే కోపంతో ఎలాగైనా బషీర్‌నే చంపాలని నిర్ణయించుకున్న ఫహిముద్దీన్ 28వ తేదీ రాత్రి కేవికే వైన్స్‌లో మద్యం సేవించిన అనంతరం బషీర్‌ను గోశాల వెనుక చీకటి ప్రాంతానికి తీసుకువెళ్లి తనతో తెచ్చుకున్న కట్టర్‌తో బషీర్ నుదిటిపై కొట్టి, గొంతుపై కోసి దారుణంగా హత్య చేశాడు. బషీర్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితుడిని పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.

## అప్పులు బాధతో ఆర్టీఏ ఏజెంట్ ఆత్మహత్య

**అల్వాల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:**
అప్పులు బాదతో ఆర్టీఏ ఏజెంట్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది, సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్‌లో నివసించే సతీష్ కుమార్(40) ఆర్టీఏ ఏజెంట్ పని చేస్తున్నాడు. ఇతనికి భార్య కొడుకు కూతురు ఉన్నారు. గత కొంత కాలంగా ఆర్థిక పరమైన ఇబ్బందులుతో ఉన్నాడు. అప్పులు బాద భరించలేని సతీష్‌కుమార్ సోమవారం రాత్రి ఇంట్లో నిద్రించాడు. మంగళవారం ఉదయం 9 గంటలు అవుతున్నా గది నుంచి బయటకి రాలేదు. అనుమానంతో కుటుంబ సభ్యులు తలుపులు పగలు కొట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సతీష్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కెటిఆర్‌పై దాడులకు పాల్పడితే చూస్తు ఊరుకోం
### - బీఆర్ఎస్ నేత రవీందర్‌యాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
మూసీ నిర్వాసితులను కలిసేందుకు వెళుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం సిగ్గుచేటని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్‌యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేదలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే కాంగ్రెస్ కార్యకర్తలను ఉసిగొల్పుతున్నారన్నారు. పేదలకు అన్యాయం చేస్తే ప్రభుత్వ అంతుచూస్తామని ఆయన హెచ్చరించారు. మూసీ నిర్వాసితుల పోఆన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన వెల్లడించారు. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ భయపడదన్నారు. పేద ప్రజలు అన్యాయం జరగకుండా ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. హైడ్రాపేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలాడుతుందని మండిపడ్డారు. పేదలకు సాయం చేసేందుకు ప్రభుత్వాలు ఉంటాయని, కానీ రేవంత్‌రెడ్డి పేదల పొట్టగొడుతున్నారన్నారు. పేదలకు కూడే కాదు గూడు కూడా లేకుండా రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలను ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్లాన్ చేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీకి ధారాద్తం చేసేందుకు పేదలను రోడ్డుపాలు చేసేలా నియంత పోకడలను అవలంభిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చే కుట్రలను మానుకోకపోతే అంతు చేస్తామని హెచ్చరించారు. అసెంబ్లి,పార్లమెంట్ ఎన్నికలల్లో హైదరాబాద్ ప్రజలు ఓట్లు వేయలేదన్న అక్కసుతో వారిపై బుల్డోజర్లను దించుతున్నారని ఆయన ఆరోపించారు. సీయం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కేటీఆర్ కాన్వాయ్‌పైకి ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నారని, అది మంచి పద్దతి కాదన్నారు. కేటీఆర్ ఎప్పుడూ పేదల పక్షమనని, స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. కేటీఆర్‌పై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేదిలేదని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్‌యాదవ్ తేల్చిచెప్పారు.

## ఆకట్టుకున్న అవంతి కళాశాల సయనోరా వేడుకలు



అవంతి డిగ్రీ,పిజీ కళాశాల సయానోరా' పేరుతో ఫెర్‌వేల్ డే వేడుకల్లో విద్యార్థినులు

**హైదరాబాద్,అక్టోబరు1 ప్రభాతవార్త**
నారాయణగూడలోని ఒక హోటల్‌లో అవంతి డిగ్రీ,పిజీ కళాశాల సయానోరా'24 పేరుతో ఫెర్‌వేల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్స్ ఆర్ అండ్ టాలెంట్ ఆక్విసిటేషన్ స్పారిటీ ప్రతినిధి జి.కె.చైతన్యకుమార్ పాల్గొని జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ప్రతిభను జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. విజయం సాధించడానికి విలువలకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ప్రతి విద్యార్థి నైతిక విలువలను అవలంబించి విజయాన్ని సాధించి ఉన్న స్థాయికి ఎదగాలని కోరారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన ఆలోచన సరళిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపికులు ఎం.శ్రీనివాసరావు, అధ్యక్షురాలు ఎం.జ్ఞానేశ్వరి, అవంతి విద్యాసంస్థ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, ఎండి ఐ.శ్రావణ్‌కుమార్, హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై.జయప్రధ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.అప్పారావు,ఎంసిఎ హెచ్‌వోడి నవీన్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఆటపాట కార్యక్రమాలు అందర్ని ఆకట్టుకున్నాయి.

## పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ వేడుల్లో పాల్గొన్న మహిళలు,బాలికలు

**చార్మినార్,అక్టోబరు 1 ప్రభాతవార్త :**
పాతబస్తీ శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను తెలంగాణలో ఎంతో వైభవంగా జరుపుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.అనురాధరావు,వి.మధుసూదన్ రావు,డాక్టర్.ఎస్.విజయ్ భాస్కర్,అంజలీ,శ్రీ దేవి,మంజుల,నవనీతతో పాటు కార్యాలయం సిబ్బంది అనిల్,సుదేష్ణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గౌలిపురలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర



రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర శ్రీ అయ్యప్ప స్వామి మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చార్మినార్,అక్టోబరు 1 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ గౌలిపుర నుంచి అక్టోబరు నెల 16వ తేదీన ప్రారంభం కానున్న శ్రీ అయ్యప్ప స్వామి మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవి చంద్ర ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ కాంటెస్టెడ్ ఎంపి పుస్తె శ్రీ కాంత్,బిఆర్ఎస్ నాయకులు పవన్‌రెడ్డి,కృష్ణ గురుస్వామి,గోపాల్ రెడ్డి గురు స్వామి, యశ్వంత్‌లు పాల్గొన్నారు.

## బడ్జెట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం**



స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను సత్కరిస్తున్న ట్రస్మా నూతన కార్యవర్గం

**ముషీరాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** బడ్జెట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ఎన్.రెడ్డి, కే.శ్రీకాంత్‌రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కమీషనర్ ఈవీ నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్మా నూతన కార్యవర్గం ఆయనను శాలువాతో సత్కరించి, బడ్జెట్ పాఠశాలల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించి, కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించాలని ఈవీ నరసింహారెడ్డిని కోరగా, దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా గౌరవాధ్యక్షులు కందాల పాపిరెడ్డి, స్పోక్స్ పర్సన్ చింతల రామచందర్, పి.రామ్‌నర్సయ్య, బానాల రాఘవ, జయరాం, ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### మల్లాపూర్ కుస్తూర్‌బా స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



బతుకమ్మ ఆడుతున్న స్కూల్ విద్యార్థినులు, ఉపాధ్యాయులు

**నాచారం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మల్లాపూర్‌లోని కస్తూర్బా స్కూల్లో మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి బతకమ్మ ఆడారు. బతుకమ్మ ఆడిన అనంతరం బతుకమ్మలను నీటీలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఎండి ఇస్మాయిల్, కరస్పాండెంట్ ఇంతియాజ్ బేగం మాట్లాడుతూ పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాల గురించి తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం బతుకమ్మతో పాటు ప్రతి పండుగను ఘనంగా జరుపుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు విధ్యార్థులు పాల్గొన్నారు.

### పూలను బతుకమ్మగా పేర్చి పండుగ జరుపుకోవడం దసరా విశేషం



బతుకమ్మ వేడుకల్లో డైరెక్టర్‌తో ఉపాధ్యాయులు, విద్యార్థులు

**హయత్‌నగర్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని... మహిళలు పూలను బతుకమ్మగా పేర్చి పండుగను జరుపుకోవడం విశేషమని మెగాసిటీ హైస్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. హయత్‌నగర్‌లోని మెగాసిటీ హైస్కూల్‌లో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను పేర్చిఆట ఆడారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... చెడుపై మంచి సాధించిన విజయాన్ని దసరా పండుగగా జరుపుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపల్ వాసు, వైస్‌ప్రిన్సిపల్ ఎన్.స్వాతి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై దృష్టిసారించాలి




వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్

**హయత్‌నగర్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 7వ వార్డులో కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు పారిశుద్యం, పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి అవగాహన, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... తడి, పొడి చెత్తను వేరుగా చేసి చెత్తరిక్షాలకు తరలించాలని సూచించారు. రోడ్లపై, ఇంటి ఆవరణలో నీరు నిలువకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు ధరిచేరనీయకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు మున్సిపాలిటీ అశోక్ పాల్గొన్నారు.

### మార్కెట్ కమిటీ ఏర్పాటుకు సహకరించిన కేఎల్ఆర్, దేపకు సత్కారం



కేఎల్ఆర్, భాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలను సన్మానిస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఏర్పాటుకు సహకరించిన మాజీమంత్రి కిచెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డిలను సోమవారం నూతన కమిటీ చైర్మన్, డైరెక్టర్లు గజమాల, శాలువాలతో సత్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్స్ బండి మధుసూదన్‌రావ్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, జిన్నాం వెంకటేష్‌గుప్త, మచ్చేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారిని సత్కరించగా నూతన పాలక మండలి సభ్యులను వారు అభినందించారు. ఈ సందర్భంగా బండి మధుసూదన్‌రావు మాట్లాడుతూ నియామకానికి కృషిచేసిన లక్ష్మారెడ్డి, భాస్కర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు లభించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతికార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. మార్కెట్ పాలక సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ, దళారీ వ్యవస్థను అరికట్టి రైతులకు అండదండగా నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, గట్ల రవీంద్ర, పెద్దవూర సైదులు, ఎన్ఎస్‌యుఐ శివ, పగిళ్ళ భూపాల్‌రెడ్డి, లింగస్వామిగౌడ్, వంగూరి యాదవరెడ్డి, కళ్యాణ్, జెల్ల జగన్నాథం, పగడాల ఎల్లన్న, శ్యామ్‌సుందర్‌గౌడ్, జంగారెడ్డి పాల్గొన్నారు.

## ప్రత్యంగిరా దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



శరన్నవరాత్రి పత్రిక ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
ఆర్కేపురంలోని కుర్తాళ పీఠం శ్రీప్రత్యంగిరాదేవి దసరా శరన్నవరాత్రులు అక్టోబర్ 3 నుంచి గురువారం నుండి 12వ తేదీ శనివారం వరకు నిర్వహిస్తున్నట్లు దేవాలయం సెక్రటరీ మునిపల్లి శ్రీనివాసరావు తెలిపారు. నవరాత్రులకు సంబంధించిన కరపత్రాలను సోమవారం దేవాలయం ఆవరణలో మునిపల్లె శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరాత్రులలో ప్రతిరోజు ఉదయం 6.30గంటలకు విశేష అభిషేకము, 10.30గంటలకు మహిలతో కుంకుమార్చన, 6 గంటలకు అమ్మవారి ప్రత్యేక అలంకరణ దర్శనం, రోజుకు ఒక శ్రీలలిత, శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం, శ్రీసౌందర్యలహరి, శ్రీహనుమాన్ చాలీసా పారాయణము, భక్తిసంగీతము, రాత్రి 8గంటలకు మహానక్షత్ర హారతులు జరుగుతాయని తెలిపారు. ప్రతిరోజు అతి శ్రీవారాహీ ప్రత్యంగిరా సహిత దశమహా విద్యా హోమములు జరుగుతాయన్నారు. అక్టోబర్ 12న సాయంత్రం 6 గంటలకు శమీపూజ జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విఠల్‌శర్మ, అరుణ, హేమంత్‌శర్మ, రామశర్మ, అశ్వంత్, సంతోషి, హేమ, పద్మలక్ష్మి, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది
### - టిపిసిసి కార్యదర్శి అమరేందర్‌రెడ్డి



టాస్ వేసి క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని టిపిసిసి కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ పరిధిలో తాహెర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఐఎ ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్-4 క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం ఆయన టాస్ వేసి క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలగడంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ప్రతి క్రీడలో గెలుపు ఓటములు సహజమనీ ప్రతి ఒక్క క్రీడాకారుడు స్పోర్ట్స్ స్పిరిట్‌ను అలవర్చుకోవాలని అమరేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఆచన శ్రీనివాస్, సర్వర్ అలీ, నవాబ్ ఖాన్, అబ్దుల్ ఖలీం, ఆసిఫ్, జిలాని, సలీం తదితరులు పాల్గొన్నారు.

### పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది : మేయర్



బతుకమ్మ వేడుకలను ప్రారంభించిన మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామంలోనున్న జ్ఞానోదయ గ్రామర్ పాఠశాలలో సెలవుల దృష్ట్యా ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ బతుకమ్మలకు పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాల వారి కోసం కాపాడుతుండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామ నాయకుడు ఎర్ర జైహింద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### బాలాపూర్ మహాదేవర శివాలయంలో త్రయోదశి ప్రదోష పూజలు

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** బాలాపూర్‌లోని పురాతన మహాదేవర శివాలయంలో సోమవారం రాత్రి త్రయోదశి సోమ ప్రదోష పూజలు ఘనంగా జరిగాయి. ప్రముఖ పుణ్య క్షేత్రాలు అరుణాచలం, శ్రీశైలం దేవస్థానాలలో మాదిరిగా ఈ ఆలయంలో ప్రదోష పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ టేకుల శశిధర్‌రెడ్డి, డైరెక్టర్ ఇక్కె మాధవీ శ్రీనివాస్, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ డైరెక్టర్ అత్తాపురం శివారెడ్డిల ఆధ్వర్యంలో వేద పండితుడు దుర్గా ప్రసాద్ శర్మ ప్రదోష పూజలను నిర్వహించారు. ఈ పూజల్లో ఇక్కె వెంకటేశ్, కందాడ వెంకట్‌రెడ్డి, ఇబ్రాం వినయ్, ముప్పిడి ప్రశాంత్‌గౌడ్, శశీంధర్‌రెడ్డి, వంగేటి సుధాకర్‌రెడ్డి, కొండ సురేందర్‌రెడ్డిలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ బ్రాహ్మణ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికైన బ్రాహ్మణ సేవా సమితి నూతన కార్యవర్గం

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ బ్రాహ్మణ సేవా సమితి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శ్రీ వాణి గాయత్రీ భవనంలో ఎన్నికల అధికారి రమాశంకర్ ఆధ్వర్యంలో 2024-2026 సంవత్సరాలకు గాను సమితి నూతన కార్యవర్గం ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సమితిలో సభ్యత్వం ఉన్న బ్రాహ్మణులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్షునిగా బి.రామ్మోహన్‌రావు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎం.కామేశ్వరరావు, డి.సాయి జ్యోతి, ఉపాధ్యక్షులుగా ఆర్.భాస్కర హరి అన్నాజీ, కెవికె రామారావు, ఎం.సుగుణాదేవి, ప్రధాన కార్యదర్శిగా ఏఎస్ఎన్ మూర్తి, కోశాధికారిగా వైవి వేణుగోపాల్, సహాయ కార్యదర్శులుగా ఎం.వి.పద్మావతి, జె.దత్తాత్రేయ శర్మ, బి.మదన్ మోహనశర్మ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా డాక్టర్ పిఎస్‌కె విక్రంశర్మ, ఆర్.పద్మజ, సభ్యులుగా ఎ.భాస్కర్, ఎం.వెంకటరమణ, వర్ధనమ్మ, బి.శంతన్‌కుమార్, బిందు మాధవ్‌లు ఎన్నికయ్యారు. బ్రాహ్మణ సేవా సమితి యువ విభాగం కార్యవర్గం కాగా సమితి అనుబంధ బ్రాహ్మణ యువ విభాగం అధ్యక్షునిగా పివిఎస్ నాగేంద్ర శర్మ, ఉపాధ్యక్షునిగా ఎం.ఈశ్వర్ విశ్వనాథ్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా ఎం.వంశీశర్మ, సభ్యులుగా సిహెచ్ శ్రవణ్ శర్మ, ఆర్.చంద్రిక అపర్ణలు ఎన్నికయ్యారు.

### సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు



రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు..

**నేరేడ్‌మెట్, అక్టోబర్01 ప్రభాతవార్త:** కేంద్ర సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగీ రమేష్ విద్యార్థులో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని భిన్నత్వంలో ఏకత్వంతో భారతదేశం విరాజిల్లుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జీఎన్ జగన్, అధ్యాపకులు వెంకటరెడ్డి, హరిత, శైలజ, స్వాతి, లలిత, గుణకర్ పాల్గొన్నారు.

### రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ : మాడిగల



రైతు హామీల సాధన దీక్షకు తరలి వెళ్తున్న మడిగల లక్ష్మారెడ్డి తదితరులు

**మలక్ పేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని బిజెపి భాగ్యనగర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మడిగల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఇందిరాపార్క్ వద్ద బిజెపి ప్రజాప్రతినిధులు చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష కార్యక్రమానికి ఆయన ఆధ్వర్యంలో ముసారాంబాగ్ నుంచి నాయకులు కార్యకర్తలతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల హామీలపై రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని, మాయమాటలతో మరల మోసం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందడి సురేందర్ రెడ్డి, బొక్క మదుసుదన్ రెడ్డి, గౌర దేవేందర్, దినేష్, యాదిగిరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

### చిలుకానగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :**
చిలుకానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు ఆనందోత్సవాలతో ఉత్సవాలు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన కొలను వద్ద నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి, పలువురు బిఆర్ఎస్ మహిళ నేతలు షానాజ్, అనసూయ, సత్యవతి, ఉమా, శారధ తదితరులు పాల్గొన్నారు.

### రైతు దీక్షకు తరలివెళ్లిన బిజెపి కార్పొరేటర్లు



రైతు దీక్షలో మహేశ్వర్‌రెడ్డితో బేటి అయిన కార్పొరేటర్లు శ్రీవాణీ, చేతన తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** రైతు హామీల సాధన దీక్ష చేస్తున్న మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎలేటి మహేశ్వర్‌రెడ్డిలకు రామంతాపూర్, హబ్సిగూడకు చెందిన బిజెపి కార్పొరేటర్లు మద్దతు ప్రకటించారు. కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన ఆధ్వర్యంలో పలువురు ప్రజా ప్రతినిధులు ఉప్పల్ నుంచి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా బిజెపి ప్రజాప్రతినిధులు 24 గంటల రైతు హామీల సాధన దీక్ష చేస్తున్నారని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## వెలుగుగుట్ట ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** ఉప్పల్ వెలుగు గుట్ట సమీపంలోని శ్రీ దుర్గా మల్లికార్జునస్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 3వ తేది నుంచి 12వ తేది వరకు దేవాలయంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రమాదేవి, ఆలయ కమిటి నేత గొరిగె మల్లేష్ తెలిపారు. ఈనెల 3వ తేదిన అమ్మవారిని శ్రీ బాలత్రిపుర సుందరీగా, 4వ తేదిన శ్రీ గాయత్రిదేవిగా, 5వ తేదిన శ్రీ అన్నపూర్ణదేవిగా, 6వ తేదిన శ్రీ లలితా త్రిపుర సుందరీదేవిగా, 7వ తేదిన శ్రీ కాత్యాయనిదేవిగా, 8వ తేదిన శ్రీ మహాలక్ష్మిదేవిగా, 9వ తేదిన శ్రీ సరస్వతిదేవిగా, 10వ తేదిన శ్రీ దుర్గాదేవిగా, 11వ తేదిన శ్రీ మహిసాసుర మర్ధినిదేవిగా, 12న శ్రీ రాజరాజేశ్వరిదేవిగా అలంకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవాచనము, అంకురార్పణ, కలశస్థాపన, అమ్మవారికి అభిషేకములు, కుంకుమార్చన, తీర్థప్రసాద వితరణ, సామూహిక కుంకుమార్చనలు, మహా మంగళహారతి, శ్రీ చక్ర కుంకుమార్చన, ఊంజలసేవ, మహా మంగళహారతి ఉంటుందని తెలిపారు. ఒక్కొక్క రోజు అమ్మవారిని వివిధ సేవ కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదుగురు వాహనచోదకులకు కోర్టు జరిమానా విధించింది. ఇటీవల 27వ తేదీన అర్ధరాత్రి పెట్రోలింగ్ విధుల్లో ఉన్న వనస్థలిపురం ఎసిపి కాశీరెడ్డి పర్యవేక్షణలో ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు నందనవనం లక్కీ హోటల్ వద్ద వాహనాలు తనిఖీలు చేయగా మద్యం సేవించిన ఐదుగురు వాహనదారులు పట్టుబడ్డారు. దీంతో వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు చేసి రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపరచగా ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ నలుగురికి రూ.1500 చొప్పున, ఒకరికి రూ.2 వేలు జరిమానా విధించినట్లు ఇన్స్‌పెక్టర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమయంలో కూడా వాహనాలు తాగి నడపవద్దని సూచించారు.

## వాజ్‌పేయినగర్ ఆర్‌యూబి కొరకు 80కోట్ల రూపాయలు కేటాయింపు
### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



వాజ్‌పేయినగర్ ఆర్‌యూబి వద్ద పర్యటిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

**నేరేడ్‌మెట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్ వాజ్‌పేయినగర్‌లో ప్రధాన సమస్యగా ఉన్న ఆర్‌యూబి నిర్మాణం త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నాయకులు, రైల్వే అధికారులు, సంబధిత అధికారులతో కలసి వాజ్‌పేయినగర్‌లో ఏర్పాటు చేసే ఆర్‌యూబి, ఇళ్ళు కోల్పోయే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు, వాహనదారులకు వాజ్‌పేయినగర్ గేట్ సమస్యను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైల్వే అధికారులతో కలసి పలుమార్లు ఆర్‌యూబి నిర్మాణం కోసం ఇక్కడి ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. దాదాపు 80కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆర్‌యూబి పనులను రైల్వే శాఖ నిధులతో పూర్తి చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పాత ప్రశాళిక ప్రకారం అధిక ఇండ్లు తొలగించాల్సి ఉండే ఇప్పుడు కొత్త ప్లాన్ ప్రకారం 26 ఇళ్లు మాత్రమే తీయాల్సి వస్తుందన్నారు. దాని ద్వారా రోడ్డుకు ఇరువైపుల ఉన్న వారికి కొంత ఊరట ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ ఇళ్ళను కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వ సిఫార్సుతో అధిక నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తుకారం గేట్ మాదిరిగా వాజ్‌పేయినగర్ ఆర్‌యూబిని నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. సాంకేతిక పనులు పూర్తి చేసి, సంవత్సరంలోగా వాజ్‌పేయినగర్ ఆర్‌యూబిని పూర్తి చేసేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశరామ్ రెడ్డి, రాము యాదవ్, గణేష్, ప్రభాకర్, విజయ్ కుమార్, ఏ.సి వెంకన్న, జి.కె హన్మంత్‌రావు, మదుసూధన్ రెడ్డి, సాయిగౌడ్, సూరి, బాలక్రిష్ణ, డీప్యూటీ చీఫ్ ఇంజనీర్ రైల్వేస్ సంజీవ్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి శ్రీనివాస్, జెఇ రంజిత్, వాటర్ వర్క్స్ డీజిఎం రాజు, మెనేజర్ నవీన్, ఎల్కక్ట్రికల్ ఏఇ యాదగిరి, ఏఇ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం : రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి



జర్నలిస్టు ఇండ్ల దరఖాస్తు పత్రాలు ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడబ్ల్యూజే (ఐజెయు) పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలోని బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో సోమవారం రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జర్నలిస్టు ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని, ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్య భీమా కల్పన తదితర అంశాలపై పెద్దఎత్తున కసరత్తు జరుగుతుందని అన్నారు. త్వరలో జిల్లా కేంద్రంగా రాష్ట్రస్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి మన సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయవలసిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సంరెడ్డి శశిపాల్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సోలిపురం రజనీకాంత్‌రెడ్డి, వర్దెల్లి దశరథ, రచ్చ శేఖర్, శ్యాంప్రసాద్, అవంచ సురేందర్, జంగయ్య, చెప్పల శ్రీనివాస్, మేకల రవీందర్ రెడ్డి, చెరుకు వెంకటస్వామిగౌడ్, మధు, రమేష్, శ్రీనివాసరావు, శ్రీనివాస్ గుప్త, రాజు, మహేష్, మట్ట అశోక్‌గౌడ్, రాజేంద్రనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సూర్యనారాయణ, ప్రేమ్, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో ఇంజనీరింగ్ అధికారుల ఇష్టారాజ్యం..!
### -కొత్త బిటి తవ్వి సిసి రోడ్ల నిర్మాణం
### - ప్రజాధనం కాంట్రాక్టర్ల పాలు



ఉప్పల్ ఈస్ట్ కల్యాణపురిలో కొత్తగా వేసిన బిటి రోడ్డును తవ్వక ముందు దృశ్యం.



ఉప్పల్ ఈస్ట్ కల్యాణపురిలో కొత్త బిటి రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం.

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :**
ఉప్పల్ సర్కిల్‌లో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆరు నెలల క్రితం వేసిన కొత్త బిటి రోడ్లు తవ్వి తిరిగి వాటి స్థానంలో కొత్త సిసి రోడ్లు వేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్ డివిజన్‌లో ఎన్నో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నప్పటికి వీటిని పట్టించుకోకుండా ఒక అధికారి కోసం రూ.కోటిన్నర వ్యయతో సిసి రోడ్డు వేసేందుకు రంగం సిద్దం చేశారు. ఇందులో భాగంగా కొద్ది రోజుల క్రితం కొత్తగా ఉన్న బిటి రోడ్డు తవ్వే పనిలో కాంట్రాక్టర్లు పడ్డారు. దీంతో ఈ రహదారి వెంట ఉన్న పలువురు అధికారుల పనితీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు నెలల క్రితం పాత సిసి రోడ్డు స్థానంలో బిటి రోడ్డు వేశారని, తిరిగి మళ్లీ బిటి రోడ్డు తవ్వి సిసి రోడ్డు వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల చర్యలపై కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

**కొత్త బిటి రోడ్లు తవ్వి మళ్లీ సిసి రోడ్ల నిర్మాణం :**
ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అధికారులు వేసిన చోటే మళ్లీ రోడ్లు వేస్తున్నారని, అధ్వాన్నంగా ఉన్న రోడ్ల గురించి పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. మున్సిపల్‌లో పనిచేసే ఒక అధికారి తన ఇంటి వద్ద కూడా కొత్త రోడ్డును తవ్వి ఇటీవలే సిసి రోడ్డు వేశారని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే సైతం అతనిని ప్రశ్నించినట్లు పలువురు పేర్కొంటున్నారు. అన్ని ప్రాంతాల్లో మీ ఇంటి వద్ద ఉన్నట్లు రోడ్లు వేయవచ్చు కదా అంటూ ఆయన ప్రశ్నించగా సదరు అధికారులు విస్తుపోయినట్లు సమాచారం. రెండు రోజుల క్రితమే పైరవీలతో ఉప్పల్ నుంచి పక్కనే ఉన్న మరో సర్కిల్‌కు బదిలీ చేయించుకున్న సదరు అధికారి తన పై అధికారి సహకారంతోనే ఇదంతా చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. నగరంలో పేరున్న ఒక కాంట్రాక్టర్‌తో వీరంతా అమరావతి రెస్టారెంట్‌లో కలుసుకుని ప్రజాధనం ఎలా కొల్లగొట్టాలనే విషయంపై చర్చించుకుంటారని కొందరు అధికారులు చెబుతున్నారు. యుబిడి పనులతోపాటు, సిఆర్ఎంపి పనుల విషయంలో కూడా అగ్రిమెంట్ జరిగే సమయంలోనే పెద్ద మొత్తంలో దండుకుంటారని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. దీనిపై సర్కిల్ డిసితోపాటు, ఇంజనీరింగ్ ఉన్నతాధికారికి తెలిసినా వీరి గురించి పట్టించుకోవడం లేదని సమాచారం. విజిలెన్స్ అధికారులు ఇంజనీరింగ్ విభాగంలో జరిగే అక్రమాలపై విచారణ చేస్తే పూర్తి విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### విద్యార్థులు పట్టుదలతో లక్ష్యసాధనకు కృషి చేయాలి : చైర్మన్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, స్వాతి

**మలక్‌పేట, అక్టోబరు 1 ప్రభాతవార్త:** నోబుల్ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థుల పరిచయ వేడుక కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పార్థసారథి విట్టల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నోబుల్ విద్యా సంస్థల అధిపతి ఆర్.రాజేశ్వర్‌రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం భాషా శాస్త్ర విభాగ అధిపతి సీ.ఎస్.స్వాతి ముఖ్య, విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ... నోబుల్ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావంతో తమ లక్ష్యసాధన కోసం కృషిచేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. సంస్థ చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... గత 35 సంవత్సరాలుగా దిల్‌సుఖ్‌నగర్‌లోని తమ సొంతభవనంలో కొన్నివేల విద్యార్థులు రకరకాల కోర్సులను అభ్యసించి ఉత్తీర్ణులై అనేక ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న రంగాలైన కామర్స్, మానేజ్మెంట్, కంప్యూటర్స్‌లో డిగ్రీతో పాటుగా ఉద్యోగార్హత సంపాదించడానికి అవసరమైన నైపుణ్య శిక్షణను అందిస్తున్నామని వివరించారు. నూతన విద్యార్థులు అనుభవం కలిగిన తమ అధ్యాపక బృందం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని, సదుపాయాలను వినియోగించుకుని విద్యార్థులు జీవతంలో అభివృద్ధి పథం లో నడవాలని ఆకాంక్షిస్తూ వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కామర్స్ విభాగ అధిపతి శారద, జోత్స్న, అధ్యాపకులు ప్రమోద్, పులకేశి వెంకటేష్, సంధ్య, అరవింద్ పాల్గొన్నారు.

### విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి : చైర్మన్ నాగం మోహన్‌రెడ్డి



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందిస్తున్న కళాశాల చైర్మన్ నాగం మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మాలతీరెడ్డి

**మలక్‌పేట, అక్టోబరు 1 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో, ప్రణాళికబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని ఐడియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ చైర్మన్ నాగం మోహన్‌రెడ్డి అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడియల్ డిగ్రీకాలేజ్ ఫర్ ఉమెన్‌లో నూతనంగా ప్రవేశించిన డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు యువన్ 2కె24 పేరిట ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నాగం మాలతీరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సెక్రెటరీ నన్నూరు సీతారామరెడ్డి, కోశాధికారి నన్నూరి మంజులరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వెదిరే వీణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.